## కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠశాలు : ఎంపి

**దుబ్బాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో సిఎం కేసిఆర్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో కేసిఆర్ డిజిటల్ కంటెంట్ పేరిట గణితము, భౌతిక రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘీక శాస్త్రం నాలుగు సంబ్జెక్టులలో క్యూఆర్ కోడ్ పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది ఎంపి ప్రభాకర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింత జ్యోతికృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చెక్కపల్లి పద్మయ్య, పాఠశాల ప్రిన్సిపల్ గాజుల రాంచంద్రం, కేసిఆర్ పాఠశాల ఛైర్మన్ కట్కూరి రాంచంద్రం, మండల విద్యాధికారి ప్రభుదాస్, డిసిసిబి ధైరెక్టర్ బక్కి వెంకటయ్య, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి ఖాలీల్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## శ్రీదుర్గమాత జాతర ఉత్సవాలకు జోరుగా ఏర్పాట్లు

**నర్సాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామంలోని శ్రీ దుర్గా భవాని ఆలయంవద్ద మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి గ్రాంటు క్రింద 4 లక్షల నిధులు మంజూరు కావడంతో ఈఆలయం ముందు రేకుల షెడ్డు, నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో వచ్చిన నిధుఎలతో రేకుల షెడ్డు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా బేస్మెంట్ నిర్మాణం దాతల సహకారంతో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈమేరకు శ్రీ దుర్గామాతా జాతర ఉత్సవాలు ఈనెల 18 నుండి 21 వరకు జాతర ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈదుర్గామాతా జాతర ఉత్సవాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కీపకు పాత్రులు కావలెనని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తో పాటు ఉప సర్పంచ్ కడారి నాగరాజు, గ్రామ పెద్దలు బిక్షపతిగౌడ్, మొగులయ్య, విఠల్ అంజయ్య, వెంకటయ్య గౌడ్, యాదాగౌడ్, ప్రభుగౌడ్ లక్ష్మినారాయణ, సత్యనారాయణ, రాజీవ్‌రాజు, వార్డు సభ్యులు మల్లేస్‌గౌడ్ , ప్రసాద్, వెంకటేష్, దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

## 17వ తేదీలోగా జాతర పనులు పూర్తి చేయాలి

**-అధికారులకు కలెక్టర్, అదనపు కలెక్టర్ల సూచన**

**పాపన్నపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పరిసరాల్లో నిర్వహించే మహాజాతరకు ఈనెల 17వ తేదీలోగా పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షీ షా సూచించారు. మంగళవారం ఆలయానికి చేరుకున్న కలెక్టర్ రాజర్షీషా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, రమేష్‌తో కలిసి అమ్మవారిని వేదబ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జాతరను పురస్కరించుకుని ఆయా శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. పరమశివుడి విగ్రహ ఏర్పాటుకు బండరాళ్లపై వేసే స్టేజి పటిష్టంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సూచనల మేరకు ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతర మహోత్సవాలకు సదూర ప్రాంతాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులకు రోజువారిగా షిప్టు పద్దతిలో పనులు నిర్వహిస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలుతీసుకుంటారని పేర్కొన్నారు. విఐపిల రాక, భక్తుల దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదం వితరణ, చెప్పుల స్టాండ్ లాంటి ప్రాంతాల్లో పోలీసులు సమన్వయంతో పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ శైలేష్, ఆర్‌డిఓ సాయిరామ్, నీటి పారుదల ఈఈ శ్రీనివాస్‌రావు, డిఎస్‌పి సైదులు, ఇఓ సార శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ బాలా గౌడ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు రజిని, సర్పంచ్ సంజీవరెడ్డి, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు.

## రింగ్ రోడ్డు పనులను వేగంగా పూర్తిచేయాలి

**-సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్**



రింగ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ప్రశాంత్ జీవన్‌పాటిల్

**గజ్వేల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణం చుట్టూ జరుగుతున్న నాలుగు వరుసల రింగ్ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రింగ్ రోడ్డు చుట్టూ దాదాపు 22 కిలోమీటర్లు కారులో తిరిగారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనుల్లో వేగంపెంచి నిర్ణీత గడువులోపు ఖచ్చితంగా పనులు పూర్తి చేయాలని నిర్మాణ ఏజెన్సీ ఆర్ఎన్ కన్‌స్ట్రక్షన్ అధికారులకు తెలియజేశారు. పనుల్లో అలసత్వం పనికిరాదని ఎలాంటి అవరోధాలు ఎదురైనా ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలన్నారు. చౌరస్తా, రింగ్ రోడ్డు డివైడర్ మద్యలో మరియు రెండు పక్కల పెద్ద పెద్ద చెట్లను పెట్టించి గ్రీనరీగా ఒక వరుసలో పూలమొక్కలు పెట్టి అందంగా కనిపించేలా తీర్చిదిద్దాలని ప్లాంటేషన్ కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఈ ప్లాంటేషన్ పనులను రోజువారిగా పర్యవేక్షణ చేయాలని గజ్వేల్ గడా స్పెషల్ అధికారి ముత్యంరెడ్డికి తెలిపారు. ఆర్‌అండ్‌బి మరియు ఆర్ఎన్ కన్‌స్ట్రక్షన్ అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. చౌరస్తా మద్యలో సెంట్రల్ లైటింగ్, కాటిల్ బోర్డు, ఐమాక్స్ లైట్లు, ఇలా ప్రతీదీ ఉండేలా చూసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ సుదర్శన్‌రెడ్డి, డీఈ రామకృష్ణారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎన్సీ బృందం తదితరులు ఉన్నారు.

## డబుల్ ఇళ్లల్లో అవకతవకలు జరగలేదు

**-సర్పంచ్, పాలకవర్గం**

**మర్కుక్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ళలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అర్హులైన వారికే ఇండ్లను కేటాయించామని, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారు కూడా లబ్ధి పొందినవారేఅని సర్పంచ్ మాధవిరాజిరెడ్డి, గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిఎం దత్తత గ్రామం నర్సన్నపేటలో సర్పంచ్ మాధవిరాజిరెడ్డి గ్రామ పాలకవర్గ సభ్యులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామ విడిసి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన వారిని గుర్తించి డబుల్ ఇళ్ళను కేటాయించినట్లు తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన పలువురు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వ్యక్తులు ప్రజావాణి కార్యక్రమంలో డబుల్ ఇళ్ళలో అవకతవకలు జరిగాయని ఫిర్యాదు చేయడం అసత్యమే తప్ప నిజం లేదని పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారు కూడా లబ్ధి పొందినవారేనని ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని హెచ్చరించారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ఉపసర్పంచ్ కృష్ణవేణి భర్త శ్రీశైలం లబ్ధి పొంది ఇతరులతో కలిసి ఫిర్యాదు చేయడం పట్ల తీవ్రంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాన్ని దత్తత తీసుకొని ఎంతగానో అభివృద్ధి చేస్తే బదనాం చేయడం సరైన పద్దతి కాదని, ఇలాంటివి మానుకోవాలని వారికి సూచించారు. అవసరమైతే సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని అసత్య ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు కనకయ్యయాదవ్, నర్సింహ్మారెడ్డి, బాలమణి, రూప, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి, ఎల్లారెడ్డి, సాయిబాబా, యాదగిరి, వెంకటేష్, మల్లేశం, బాలమణి, కృష్ణవేణి, అనిత, బాలవ్వ, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్, పాలకవర్గ సభ్యులు

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రగతిలోఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు, ఏజెన్సీలకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలతో కలిసి మెదక్ పట్టణంలోని పిల్లికొట్టాల్‌లో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను, బ్లాక్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ పట్టణంలో 1,072 ఇళ్ల నిర్మాణం చేపట్టగా ఇంత వరకు 561 గృహ ప్రవేశాలు జరిగాయి. నిర్మాణాలు చివరి దశలో ఉన్న మరో 404 గృహాల పనులకు కూలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పునాది, బ్రిక్ స్థాయిలో ఉన్న మిగితా నిర్మాణ పనులు కూడా వేగవంతం చేయాలని సూచించారు. జర్నలిస్టుల ఇళ్లమధ్య నిర్మిస్తున్న డ్రైనేజి పనులు త్వరగా పూర్తి చేసి రోడ్డును చదును చేయాలని అన్నారు. నిర్మాణాలు పూర్తయిన వాటికి విద్యుత్ సౌకర్యం కల్పించుటకుగాను నిధులు మంజూరు చేస్తామని, వెంటనే ప్రతిపాదనలు పంపాల్సిందిగా సూచించారు. కాగా రామాయంపేటలో 304 ఇళ్లు, నిజాంపేట మండలం కల్వకుంట్ల, చల్మెడ, నందిగామలో నిర్మాణంలో ఉన్న 152 ఇండ్లను కూడా ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాపన్నపేట మండలం బాచారంలో నిర్మిస్తున్న 72 ఇండ్ల సివిల్ పనులను మార్చి నాటికి పూర్తి చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. నాణ్యతో రాజీ పడొద్దని, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట పంచాయితీ రాజ్ ఈఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈఈ పాండురంగారావు, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్‌సాగర్, తహాశీల్దార్ శ్రీనివాస్, ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్

## మెదక్ పట్టణంలో బిజెపి కార్నర్ మీటింగ్

**మెదక్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రజాగోస.. బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా మంగళవారం మెదక్ పట్టణంలోని బూత్ నెంబర్లు 148,149, 155 వ్యవసాయ మార్కెట్ కమిటీ శక్తి కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అ ధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. కేసీఆర్ అధికారంలోకి రాగానే నెరవేరుస్తానని చెప్పిన ఎన్నో హామీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తానని బయల్దేరడం ఆయన అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, శక్తికేంద్ర ఇంచార్జి బక్కవారి శివ, సహ ఇంచార్జి వరప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సంగీత, పోలింగ్ బూత్ అధ్యక్షులు శ్రీకాంత్, నిర్మల, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్కి నాగరాజు, మాజీ పట్టణ అధ్యక్షులు లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ కాలనీలో బస్తీ దవాఖాన ప్రారంభం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ అసుపత్రులంటే ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ అసుపత్రుల్లో కార్పోరేట్ స్థాయిలో సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. సిద్దిపేటలో 5 బస్తీ దవాఖానాలు మంజూరు కాగా ఇప్పటికే 3 దవాఖానాలను ప్రారంభించారు. ఈనెల 15న జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన బస్తీ దవాఖానను ప్రారంభించడానికి సిద్దం చేశారు. అలాగే టిహెచ్‌అర్ నగర్‌లో మరో బస్తీ దవాఖాన ప్రారంభించడానికి చర్యలు చేపట్టారు. బస్తీ దవాఖానలో 59 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. పేద ప్రజల చెంతకు ప్రభుత్వ వైద్య సేవలను అందించే దిశగా అడుగులు వేసేలా బస్తీ దవాఖానలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటు చేసే బస్తీ దవాఖాన ఇందిరమ్మ కాలనీ, రేణుకనగర్, లింగారెడ్డిపల్లి, బరాహిమామ్, ఇమామ్‌బాద్, నర్సాపూర్ ప్రజలకు వైద్యం అందుబాటులోకి రానున్నాయి. దీంతో అయా ప్రాంతాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**రేపు కెసిఆర్ నగర్‌లో బిసి గురుకుల పాఠశాల ప్రారంభం**

మంత్రి హరీష్‌రావు అధ్వర్యంలో సిద్దిపేట విద్యాక్షేత్రంగా విరాజిల్లుతుంది. ఉన్నత సాంకేతిక విద్యా రంగంలో సిద్దిపేట అదర్శంగా నిలుస్తుంది. గురుకుల విద్యకు పెద్ద పీట వేస్తున్నారు. సిద్దిపేటలో ఇప్పటికే రెండు బీసీ గురుకులాలు ఉండగా మరోకటి మంజూరు కాగా సిద్దిపేట డబుల్ బెడ్ రూం ఇండ్లు కెసిఅర్ నగర్‌లో ఏర్పాటు చేశారు. ఈనెల 15న సిద్దిపేట డబుల్ బెడ్ రూం కెసిఅర్ కాలనీలో గురుకుల పాఠశాలను తాత్కాలికంగా తరగతులు నిర్వహించడానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి సర్వసిద్ధం చేశారు.



మాట్లాడుతున్న డాక్టర్ అజయ్‌కుమార్

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్**

**జహీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రయివేటు ఆస్పత్రులకు దీటుగా వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, విధాన పరిషత్ కమీషనర్ డాక్టరన అజయ్‌కుమార్ సూచించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనికీ చేశారు. ఆస్పత్రి ఆవరణలోని ఆయా వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీసేందుకు ఆస్పత్రులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యసేవలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆస్పల్లో మెరిగైన చికిత్సలు అందించేందుకు వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రజలకు తాగునీటి, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి డాక్టర్ శేషగిరిరావును ఆదేశించారు.

**వైద్య సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహం...**

ఆస్పత్రిని కమిషనర్ అజయ్‌కుమార్ తనిఖీ చేసిన సందర్భంగా వార్డులలో సరైన రికార్డుల నిర్వహణ లేకపోవడంతో సిబ్బందిపై, డాక్టర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ శేషురావును ఆయన ఆదేశించారు. సమయపాలన పాటించని డాక్టర్లపై, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలో కొనసాగుతున్న కంటి వెలుగు కేంద్రాలను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ డాక్టర్ రమేష్, జిల్లా ఆస్పత్రుల సమన్వయకర్త డాక్టర్ కే సంగారెడ్డి, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌కు కేంద్ర మంత్రి రాక

**జహీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

ఈనెల 15వ తారీఖున కేంద్ర పాడి పరిశ్రమ మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాయల జహీరాబాద్‌కు వస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం జహీరాబాద్ చేరుకుని పార్టీకి సంబంధించిన సమావేశంలో పాల్గొని వాసవి కళ్యాణ మండలంలో పార్టీలో చేరే నాయకులతో సమావేశం అయి పార్టీలో చేర్చుకుంటారన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ సోదరుడు రామచంద్ర మంత్రి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకుంటారన్నారు. రాత్రికి జహీరాబాద్‌లోని ఎస్వీఆర్ గెస్ట్ హౌజ్‌లో బస చేస్తారన్నారు. గురువారం ఉదయం న్యాల్‌కల్ మండలం గంగ్వార్ గ్రామంలో దళితుడి ఇంట్లో అల్పాహారం చేసి పాదయాత్రగా నారాయణ ఖేడ్ పట్టణానికి వెళతారన్నారు. కేంద్ర మంత్రి పట్టణానికి వస్తున్నందున పట్టణంలో స్వాగత తోరణాలను ఏర్పాటు చేస్తున్నారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

**మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి**



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపి ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

అభివృద్ధి అంటేనే తెలంగాణ రాష్ట్రం తెలంగాణ అంటేనే అభివృద్ధి అని మెదక్ ఎంపి, బిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామ సర్పంచ్ చింతల పద్మ ప్రభాకర్, ఎంపిటిసి సంగెపు శోభస్వామి ఆధ్వర్యంలో రామక్కపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అదనపు వైద్య భవన నిర్మాణం కోసం రూ. 10 లక్షల నిధులు కేటాయించి భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన తరువాత ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించగా సరైన రికార్డులు లేక పోవడంతో జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. ఆరోగ్య కేంద్రంలో వైద్యధికారి డాక్టర్ హిమ బిందువును మందలించారు. అనంతరం బాలికల గురుకుల పాఠశాలకు అదనపు వసతి గృహ నిర్మాణానికి రూ. కోటి నిధులు కేటాయించినందుకు గాను పాఠశాల ప్రిన్సిపల్ ఉశకిరణ్, సీనియర్ వైస్ ప్రిన్సిపల్ కీర్తి రవి, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ నందిత, సిబ్బందిలు కలసి సన్మానించారు. అలాగే గ్రామంలో గౌడ్, ముదిరాజ్3, కురుమ, మున్నురు కాపు, వంజరి, యాదవ, మైనార్టీ, విశ్వబ్రహ్మన, ఎస్సి 2 కుల సంఘాల భవణ నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పాటుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుండి రాష్ట్ర అభివృద్ధికై సిఎం కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేశారు. నాడు శ్రీచైతన్య, నారాయణ కార్పోరేట్ పాఠశాలలో సీట్ కోసం విద్యార్థుల తల్లిదండ్రులు రెకమండేషన్ కోసం మావద్దకు వచ్చేవారని కాని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సీట్ కోసం తల్లిదండ్రుల విద్యార్థులు రెకమండేషన్ చేయడం జరుగుతుందన్నారు. విద్యా రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. సీఎం కేసిఆర్ కులాల అభివృద్ధికై అనేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త పుష్పలతకిషన్ రెడ్డి, జడ్పిటిసి కడతాల రవిందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ చింతజ్యోతికృష్ణ, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్ గంజబింకర్ బాలరాజు, మండల మైనార్టీ బిఆర్ఎస్ సెల్ అధ్యక్షుడు ఎండి మక్బుల్ హుస్సెన్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల యాదగిరి, గ్రామ పాలకమండలి, నాయకులు మైస రాజు, రామక్కపేట మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి ఇస్మాహిల్, ఎక్బల్ హుస్సెన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట అందోళనచేస్తున్న కాంగ్రెస్‌శ్రేణులు

## సిఎం కెసిఆర్ పక్కా రైతు వ్యతిరేకి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న సిఎం కెసిఆర్‌ది పక్కా రైతుల వ్యతిరేక ప్రభుత్వమని డిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ బొమ్మల యాదగిరి, ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు), టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరిలు అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదుట మంగళవారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతలు విధించడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా చేసి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైన ఉందన్నారు. ప్రజలను మోసం చేయడమే పనిగా పెట్టుకున్న సిఎం కెసిఆర్‌కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ది చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్, కలిమొద్దీన్, లక్ష్మీ, సతీష్‌గౌడ్, రామచంద్రం, గణేష్, రాములు, అంజయ్య, సయ్యద్ అతీక్, మధు, అజ్జుయాదవ్, గయాజుద్దీన్, హసుదొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన జడ్పి వైస్ చైర్మన్

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లి గ్రామంలో శ్రీరాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రి రోజున జరిగే జాతర ఏర్పాట్లను మంగళవారం రోజున సిద్దిపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామాన్ని సందర్శించి జాతర ఏర్పాట్లకు కావాల్సిన సలహాలు,సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవసాని సుశీల,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, ఉప సర్పంచ్ ఎండి బాబా,నాయకులు రవిందర్ రెడ్డి, నరసింహారెడ్డి,కంది రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లయ్య, శంకర్, వాల నవీన్‌రావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల నిరసన

**హుస్నాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బిజెపి కౌన్సిలర్లు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్తి చేసిన లబ్ధిదారుల జాబితాలోనుండి అనర్హులనుతొలగించి పేదలకు కేటాయించాలని, జాబితాపై జిల్లా కలెక్టర్ చొరవ చూపి రీ సర్వే చేయించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.



జాతీయ రహదారిపై కాలిపోతున్న లారీ

## లారీలో మంటలు-దగ్ధమైన బియ్యం

**-ప్రమాదం నుంచి తప్పించుకున్న డ్రైవర్, క్లీనర్**

**చౌటకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై వెళుతున్న లారీ టైరు బ్లాస్ట్ కావడంతో లారీకి మంటలు అంటుకున్న సంఘటన మండల పరిధిలోని నాందేడ్-అకోలా 161వ జాతీయ రహదారిపై శివంపేట గ్రామ శివారులో మంగళవారం ఉదయం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... ఉదయం జాతీయ రహదారపై మహారాష్ట్రకు చెందిన లారీ బియ్యం లోడ్‌తో నాందేడ్ వెళుతున్న క్రమంలో టైరు పేలి మంటల చెలరేగాయి. మంటలు లారీలోని బియ్యంకు అంటుకోవడంతో ప్రమాదాన్ని పసిగట్టిన డ్రైవర్, క్లీనర్ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. విషయం అగ్నిమాపక కార్యాలయానికి చేరడంతో అగ్నిమాపక పోలీసులు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే యత్నం చేశారు. ప్రమాదంలో బియ్యం పూర్తిగా ఆగ్నికి ఆహుతయ్యాయి.

## వీధి కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి

**మరో 10 గొర్రెలకు గాయాలు**

**కొల్చారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. గొర్రెల పాకపై దాడి చేయడంతో 12 గొర్రెలు మృతి చెందగా 10 గొర్రెలకు గాయాలయ్యాయి. వరిగుంతం గ్రామానికి చెందిన కురుమ శాఖయ్య గొర్రెలను పెంచుతూ జీవనోపాధి కొనసాగిస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో గొర్రెల పాకపై వీధి కుక్కలు దాడి చేశామని, దీంతో 12 గొర్రెలు మృతి చెందగా, 10 గొర్రెలు గాయపడ్డాయని బాధితులు తెలిపారు. సంఘటన స్థలాన్ని వెటర్నరీ అసిస్టెంట్ ఆకుల గట్ట పరిశీలించారు. ఈ సందరర్భంగా బాధితుడు శాఖయ్య మాట్లాడుతూ తమ జీవనోపాధిని కోల్పోయామని బోరును విలపిస్తూ తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ గట్టయ్య

# ఇంటి పన్ను తగ్గించండి

**-కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి**



**నాగారం ఫిబ్రవరి14,ప్రభాతవార్త :**
ఇంటి పన్ను అధిక భారం తగ్గించాలని నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్ అన్నారు.మున్సిపాలిటీ ప్రజలకు పన్ను భారాన్ని తగ్గించాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కమిషనర్ వాణిరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మధ్యతరగతి పేద ప్రజలకు ఇంటి పన్నులు అధికంగా విధిస్తూ ప్రజలను పెనుభారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ప్రభుత్వం నిర్ణయించిన ఆర్సిసీ స్క్వేర్ ఫీట్ ధర 1100/- అయితే మున్సిపాలిటీ అధికారులు మాత్రం 1250/- రూపాయలను విధించడం అన్యాయమన్నారు.ఇట్టి అధిక ఇంటి పనులు తగ్గించి ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం పన్నులు విధించి పేద ప్రజలను ఆదుకోవాలని కమిషనర్‌ను కోరారు.లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 4వ.వార్డు కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మీ వేణుగోఆపల్,జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్,జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శి మధు గౌడ్,నాగరాజు,రవీందర్ రెడ్డి,మున్సిపల్ బిజెవైఎం అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు లక్ష్మా రెడ్డి,జిల్లా కిసాన్ మోర్చా నాయకులు మునీశ్వర్ రెడ్డి, జంగారెడ్డి,అక్కల సురేష్,కుసుమల మల్లేష్,రాకేష్ గౌడ్,పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్



**పరిగి ఫిబ్రవరి14,ప్రభాతవార్త :**
బుధవారం జరుపుకునే శ్రీశ్రీశ్రీ సద్గురు సంతు సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవాల్లో భాగంగా ముందస్తుగా మంగళవారం పరిగి బృందావన్ గార్డెన్‌లో సభ అధ్యక్షుడు డాక్టర్ జానకిరామ్,గంగ్య నాయక్ ,శంకర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ...గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకుంటూ ఇంకా అన్ని రంగాలలో చైతన్య కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు,జిల్లా నాయకులు సదానందం గౌడ్,బునేటి కిరణ్ కుమార్,మిట్ట పరమేశ్వర రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేష్ పటేల్,మోత్కూర్ సర్పంచ్ కేశవులు,బిజెపి నాయకులు గిరిజన నాయకులు గోపాల్,ఎంఈఓ హరిచందర్,జిహెచ్ఎం హరిలాల్,బాంజర సోదరులు,సోదరీమణులు,పాల్గొన్నారు.

# యువత తొందర పాటు నిర్ణయాలు వద్దు

**-ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి**



**చౌడపూర్ ఫిబ్రవరి14,ప్రభాతవార్త :**
నేటి యువత తొందరపాటు నిర్ణయాలు వల్ల కుటుంబ సభ్యులకు బాధను మిగిలిస్తున్నారని యువత అనాలోచిత నిర్ణయాలు తీసుకోకూడదని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.రెండు రోజుల క్రితం చౌడపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ ప్రేమలో మోసపోయానని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.వారితో పాటు మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,జడ్పిటిసి రాందాస్,సర్పంచ్ రంగారెడ్డి ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,మఠం రాజశేఖర్,బన్సీలాల్, శంకర్, యాదయ్య,నరసింహ,మేగ్య ,పలువురు నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేక

# అక్రమ కేసులు

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్**

**తాండూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
తాండూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులపై అధికార పార్టీ అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్ ఆరోపించారు. గత నెలలో యాలాల మండలం దేవనూర్ గ్రామంలో జరిగిని శివ స్వాముల ఘటన కేసులో బీజేపీ నాయకులు మురళీకృష్ణ గౌడ్ పరిగి జైల్లో ఉండగా పోలీసులు ఆయనను విచారణ పేరుతో కోర్టు అనుమతితో మంగళవారం తాండూరు డిఎస్పీ కార్యాలయంలో విచారించారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, యాలాల మండల నాయకులు హనుమంతు, మహిపాల్, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు డిఎస్పీ కార్యాలయానికి చేరుకొని పోలీసు విచారణ అనంతరం మురళీకృష్ణగౌడ్‌ను కలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ ఎదుగుదల, పార్టీపై రోజు రోజుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అధికార బిఆర్ఎస్ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. శివ స్వాముల ఘటనలో ఎలాంటి సంబంధంలేని మురళీకృష్ణగౌడ్‌పై అక్రమంగా కేసును పెట్టి జైలు పాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని పోలీసు అధికారులు గుర్తించాలని సూచించారు. అదేవిధంగా మురళీకృష్ణగౌడ్ డ్రైవర్ బాలు గత పదిరోజుల క్రితం జరిగిన ఘనటపై అనుమానం వ్యక్తం చేశారు. డ్రైవర్ బాలుది ప్రమాదమా.. లేక ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా.. ఆయనపై రాజకీయ కక్షలు ఉన్నాయా.. ? అనే కోణంలో పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# మహేందర్‌రెడ్డి ల్యాండ్ మాఫియా, రోహిత్‌రెడ్డి స్యాండ్ మాఫియా

**-భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేసే అలవాట్లు మహరాజులకు లేవు**
**-రుణమాఫీ, నిరుద్యోగ భృతి అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలం**
**-బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది కాంగ్రెస్సె**
**-హత్ సే హత్ జోడో స్ఫూర్తితో దిల్ సే దిల్ జోడో యాత్రకు శ్రీకారం**
**-టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు యం.రమేష్ మహరాజ్**

**పెద్దేముల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
భూ కబ్జాలకు పాల్పడుతు మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ల్యాండ్ మాఫియాగా మారారని, అక్రమ ఇసుక వ్యాపారానికి తెరతీస్తు ప్రస్తుత ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి స్యాండ్ మాఫియాగా మారారని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు యం.రమేష్ మహరాజ్ ఆరోపించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపాల్ అధ్వర్యంలో మంగళవారం తాండూరు పట్టణంలోని మెట్రో పంక్షన్ హల్‌లో నిర్వహించిన పెద్దేముల్ మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా యం.రమేష్ మహరాజ్, బషీరాబాద్ మండల మాజీ జడ్‌పిటిసి యం.రాకేష్ మహరాజ్‌లు మాట్లాడుతూ భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లు చేసే అలవాట్లు మహరాజులకు లేవని అన్నారు. మహేందర్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు తాండూరుపై సవతి ప్రేమ చూపించి, షాబాద్, చెవెళ్ళపై దృష్టి సారించారని ఆరోపించారు. అంతే గాకుండా తాండూరును జోగులాంబ జోన్‌లో కలిసి స్థానిక ప్రజలను మోసం చేసారని విమర్శించారు. రుణమాఫీ, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూంఇండ్ల అమలులో బీఆర్ఎస్ ఘోరంగ విఫలమైందని ఆరోపించారు. ప్రజల పక్షాన పోరాడేది,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది కాంగ్రెస్సనని అన్నారు. సుస్థిర పాలన అందించడం కాంగ్రెస్‌కే సాధ్యమని, రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేస్తే అంతిమ విజయం తమదేనని అన్నారు. రాహుల్ గాంధి నేతృత్వంలో ప్రారంభించిన హత్‌సే హత్ జోడో స్ఫూర్తితో దిల్ సే దిల్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. పార్టీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి ధారాసింగ్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, వైస్ యంపిపి మధులత, టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ యండి.రియాజ్, జిల్లా నాయకులు పి.ఉత్తంచంద్, పి.జనార్ధన్‌రెడ్డి, నర్సిములు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, కో ఆప్షన్ సభ్యులు నసీర్, తట్టెపల్లి యంపిటిసి శంకర్,పెద్దేముల్ ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు డివై నర్సిములు, గోనూర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యం.రమేష్ మహరాజ్

# ప్రొటోకాల్‌పై రగడ

**-రసాభాసగా సాగిన మండల సమావేశం**
**-రెండో సమావేశానికి హాజరుకాని సర్పంచ్‌లు**




మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి ఎం.ప్రియాంక

**నందిగామ ఫిబ్రవరి14,ప్రభాతవార్త :**
నందిగామ మండలంలో ఎంపిపి ఎం.ప్రియాంక అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసబసగా కొనసాగింది.నందిగామ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్అండ్‌బి నిధులతో కొత్తగా నిర్మించిన బీటి రోడ్డు ప్రారంభంలో ఎంపిటిసిలకు గాని ఎంపిపికి చెప్పకుండా స్థానిక సర్పంచ్‌తో కలిసి జడ్పివైస్ చైర్మన్ ప్రారంభించడం ఎంతవరకు సమంజసమని ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,చంద్రపాల్ రెడ్డిలు ఆర్అండ్‌బి అధికారిని నిలదీశారు.సోమ్ము ఒక్కరిది..సోకు మరోకరిదా అన్నవిధంగా ప్రొటోకాల్ పాటించక నియంతృత్వ పాలనకు తెరలేపారని ధ్వజమెత్తారు.ఎంపిపి ఎం.ప్రియాంక మాట్లాడుతూ....అభివృద్ధి నిర్మాణ పనులలో ప్రొటోకాల్ తప్పనిసరిగా పాటించేలా ఆయా శాఖల అధికారులు దృష్టి పెట్టాలన్నారు.పాఠశాల శిథిలావస్థకు చేరుకొని,స్లాబ్‌పెచ్చులూడి విద్యార్థులపై పడి గాయాలపాలవడం విచారకరమన్నారు.అదనపు తరగతి గదులను నిర్మించేందుకు దాతలు ముందుకు రావాలన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రజలకు చెరేలా అధికారులు చొరవ చూపాలన్నారు.సంక్షేమ పథకాలు ఎవైన పారదర్శికతను పాటించాలని కొరారు.మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు హాజరుకాకపోవడం బాధకరమన్నారు.ప్రధాన సమస్యలు చర్చించే అతిముఖ్యమైన సమావేశానికి సర్పంచ్‌లు రాకపోతే ప్రజలు నష్టపోతారన్నారు.ఈలాంటివి పునరావృత్తం కావొద్దని వచ్చే సర్వసభ్య సమావేశానికి అందరూ సర్పంచ్‌లు హాజరవుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు.అనంతరం శిథిలావస్థకు చెరుకున్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాల్ రెడ్డి,తహసీల్దారు ఎండి రహమాన్,ఎంపిటిసి కాట్నులత, వ్యవసాయాధికారి గొపాల్,వైద్యాధికారి తులసి,వెటర్నరీ వైద్యాధికారి సునిత, విద్యుత్ ఎఈ శ్రీధర్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శనగల కొనుగోలు కేంద్రంలో భారీగా లూటీ

**- రైతులకు అన్యాయం చేస్తున్న పిఎసిఎస్ కేంద్రం**
**- పిఎసిఎస్ చైర్మన్ పై రైతుల ఆగ్రహం**
**- శనగలు దొంగతనంలో సిఈవో హస్తం**
**- దోపిడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు**

**బషీరాబాద్,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:**
ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం సిబ్బంది సహాయంతో హమాలీలు భారీ అక్రమాలకు పాల్పడిన సంఘటన బషీరాబాద్ మండల కేంద్రంలోని నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘంలో మంగళవారం వెలుగు చూసింది.పూర్తి వివరాల్లోకి వెళితే బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం. నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘంలో ఏర్పాటు చేసిన శనగలు కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన శనగలను హమాలీలు ఇష్టానుసారంగా తూకం చేయ్యటమే కాకుండా బస్తాలలో నుండి శనగలు రాత్రికి రాత్రె దొంగిలించి ఆటోలో తరలిస్తున్నట్లు గుర్తించిన ఓ రైతు తోటి రైతులకు సమాచారం అందించాడు విషయం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో సొసైటికి చేరుకొని బస్తాలను గమనించగా శనగలు దోపిడి అయ్యాయాని గ్రహించి హమాలీలను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా సి.ఈ.వో వెంకటయ్య ప్రతి బస్తా నుండి రెండు కిలోలు తీయమన్నారని హమాలీలు ఒప్పుకున్నారు.ఈ విషయంపై బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్ఐ విద్యాచరణ్ రెడ్డి సిబ్బందితో కలిసి సొసైటికి చేరుకొని రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.సొసైటిలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పుటేజిని పరిశీలించారు. దొంగతనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.



నావంద్గి ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం వద్ద బాధిత రైతులు

**రైతులు:–** గతంలో సి.ఈ.వో వెంకటయ్య అనేక ఆరోపణల్లో సస్పెండ్ అయినట్లు రైతులు తెలిపారు.సస్పెండ్ అయిన అధికారిని బదిలీ చేయకుండా ఇక్కడే విధులకు కేటాయించటంతో మళ్లీ మళ్లీ ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాడని రైతులు పేర్కొన్నారు.దీనిలో సిబ్బంది హస్తం కూడా లేకపోలేదని రైతులు ఆరోపించారు.ఇంత జరిగినా చైర్మన్ మౌనం వెనకల రహస్యాలు ఏమిటోనని అన్నారు.దీనిపై ఉన్నత అధికారులు స్పందించి ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూడాలి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుంది




కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి**

**మేడ్చల్, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త :**
పేద ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుండే తమకు ఎక్కడ చెడ్డ పేరు వస్తుందోనని ప్రజలకు లబ్ది చేకూర్చే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అడ్డుకుంటున్నదని బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి అన్నాడు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని 38, 39, 40 బూత్‌లల్లోని హరిజన వాడలో నిర్వహించిన ప్రజా గోస బిజెపి భరోస కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో ఎంతో మందికి లబ్ది చేకూరిందన్నారు. కరోనా సమయంలో ఉచిత రేషన్ బియ్యం కార్యక్రమం ఇంకా కొనసాగుతూనె ఉందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఇళ్లు లేని పేదలకు మూడు కోట్ల ఇండు నిర్మించి ఇచ్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోడిదేనని తెలిపాడు. రోగాల బారినపడిన పేద ప్రజలను ఆదుకునేందుకు దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భవ పథకానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని ఆ పథకాన్ని తెలంగాణలో అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ఆరోపించాడు. మేడ్చల్ ఎమ్మెల్యే అయిన కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ఒక జోకరుగా తయారయ్యారని ఆరోపించాడు. భూకబ్జాలకు, బెదిరింపులకు పాల్పడుతూ వందల ఎకరాలు కాజేసిన భూ బకాసురుడని అని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు మహేష్, బాలేరావు, అభిలాష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త :** కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని కండ్ల సమస్యలు లేకుండా చూసుకోవాలని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని బిసి కమ్యూనిటి హాల్‌లో మంగళవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు కంటి సమస్యలు లేకుండా చేయాలని తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నదని అన్నారు. అందులో బాగంగా మున్సిపాలిటిలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని కంటి జబ్బులకు చికిత్స చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్ రెడ్డి, పెంటయ్య, బాల్‌రాజ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



వృద్ధులకు కంటి అందాలను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

# నామ మాత్రంగా సమావేశాలు

**మేడ్చల్, ఫిబ్రవరి 14. ప్రభాతవార్త :**
రైతుల కొరకు నిర్మించిన రైతు వేదికల్లో వేదికల్లో వ్యవసాయశాఖ అధికారులు నామ మాత్రంగా అందుబాటులో ఉన్నవారితో సమావేశాలు నిర్వహించి మమ అనిపిస్తు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారని బీఆర్ఎస్ మేడ్చల్ మండల ఉపాధ్యక్షుడు రఘుపతిరెడ్డి ఆరోపించాడు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులు అదునిక పద్దతులు అవలంబించేందుకు, పంట సస్యరక్షణ చర్యలు తీసుకునేందుకు ఎప్పికప్పుడు మెలుకువలు నేర్పించాలని తెలంగాణ ప్రభుత్వం రైతువేదికలు నిర్మించి ఇస్తే స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రైతులకు ఉపయోగపడే విదంగా పని చేయడం లేదని ఆయన ఆరోపించాడు. ప్రతి వారం రైతులతో సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉండగా మంగళవారం రాయిలాపూర్ రైతు వేదికలో అందుబాటులో ఉన్న వారితో మండల ఏఈఓ సుమిత రైతుల కాని వారితో సమావేశం ఏర్పాటు చేసిందని అన్నాడు. గతంలో కూడ రైతులకు సమాచారం కూడ ఇవ్వకుండా ఏఈఓ సమావేశాలు నిర్వహిస్తు కాలం వెల్లదీసిందని ఈ విషయంపై ప్రశ్నిస్తే అందరికి తెలియజేశామని తెలియజేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు.రైతుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుంటే ఇలాంటి అధికారులతో ప్రభుత్వం పథకాలు అబాసు పాలవుతున్నాయని, ఉన్నతాధికారులు పట్టించుకుని రైతులకు ఉపయోగపడే విదంగా చూడాలని ఆయన కోరాడు.

# అర్హులందరికీ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తాం

**: తహసీల్దార్ సుచరిత**



రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సుచరిత

**యాచారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**
మండలంలోని అర్హులైన అసైన్డ్ పట్టాదారులందరికీ డిఎస్ పెండింగ్ పూర్తి చేసి నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తహసీల్దార్ సుచరిత తెలిపారు. మంగళవారం మండలంలోని మంతన్‌గౌడ్, మంతన్‌గౌరెల్లి, సుల్తాన్‌పూర్ రెవిన్యూ పరిధిలో ఉన్న పలు లావుని పట్టా భూములను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణతో కలిసి గుర్తించారు. మంతన్‌గౌడ్‌లో సర్వే నెంబర్ 61లో 79 ఎకరాల 30 గుంటలు, సర్వే నెంబర్ 88లో 93 ఎకరాల 24 గుంటలు, మ ంతన్‌గౌడ్‌లోని సర్వే నెంబర్ 20లో 66 ఎకాల 16 గుంటలు, సర్వే నెంబర్ 21లో 152 ఎకరాలు, సర్వే 134లో 17 ఎకరాల 13 గుంటలు, సుల్తాన్‌పూర్‌లో సర్వే నెంబర్ 5లో 12 ఎకరాల 6 గుంటలు, సర్వే నె ంబర్ 17లో 56 ఎకరాల 23 గుంటలు, మూడు రెవిన్యూ పరిధిలలో సుమారు 480 ఎకరాల లావుని పట్టా భూమి పాస్ పుస్తకాలు అందజేస్తామని తెలియజేశారు. ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా అర్హులను గుర్తించడంలోఓ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణతో సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు అందరూ సహకరించి అర్హులైన లబ్దిదారులకు చేకూరేలా చేయాలన్నారు. రైతులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా రెవిన్యూ వారి సూచనల మేరకు నడుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మి కిషన్, నేనావత్ మారు, ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి



కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ పార్టి నాయకులు

**పరిగి ఫిబ్రవరి14,ప్రభాతవార్త;**
వికారాబాద్ జిల్లా నూతన పాలనాదికారి నారాయణ రెడ్డిని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.అనంతరం పరిగి నియోజకవర్గ స్థితిగతులపై కొద్దిసేపు చర్చించారు.కొత్త కలెక్టర్ ఆద్వర్యంలో వికారాబాద్ జిల్లా అభివృద్ధి పథంలో సాగాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో పాటు కుల్కచర్ల ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,జడ్‌పిటిసి రాందాస్‌నాయక్, పరిగి మున్సిపల్ చైర్మన్ అశోక్,సింగిల్‌విండో వైస్ చైర్మన్ భాస్కర్ తదితర బిఆర్ఎస్ పార్టి నాయకులు పాల్గొన్నారు.

## మహదేవుని ఆలయంలో శివస్వాముల ప్రత్యేక పూజలు



మహదేవుని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపిపి

**కొడంగల్,ఫిబ్రవరి 14ప్రభాతవార్త**
శివమాల ధరించి నియమ నిష్టలతో నిత్య పూజలతో కఠోర దీక్షలు చేపట్టిన శివస్వాములు మంగళవారం పట్టణంలోని మహదేవుని ఆలయంలో ప్రతేయక పూజలు నిర్వహించారు.ఆలయంలో శివలింగానికి బిల్వార్చన, లింగాష్టకం, మహామంగళ హారితులతో పాటు స్వామివారిని భక్తీగీతాలతో మారుమ్రోగించారు.సుమారు 4 గంటల పాటు కొనసాగిన శివస్వాముల ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణలతో మారుమ్రోగింది.ఈ సందర్భంగా ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ దంపతులు,బాలప్రకాష్,గంతల సంగప్ప, నాగభూషణం తదితరులు స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అనంతరం పట్టణానికి చెందిన దేశ్‌ముఖ్ పార్వతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శివస్వాములకు అన్నదానం(బిక్ష) ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాలకు చెందిన శివస్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

**: హెచ్‌ఎం మధుసూదన్**

**పూడూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
నేటి బాలలే రేపటి పౌరులు అందుకోసం ప్రతిఒక్కరు తమ జీవితాలను అందంగా తీర్చిదిద్దుకోవాలని ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో చిన్నారులు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ గురుతర బాధ్యలను ఎరుగేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు.విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యను అభ్యసిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.సమాజంలో పెద్దలపట్ల గౌరవంగా మెలిగిన వారికి మంచిగుర్తింపు ఉంటుందని వివరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రైవేటు పాఠశాలలకన్నా ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవమున్న ఉపాధ్యాయులు ఉండడంచేత విద్యార్థులు మెరుగైన విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.తరగతి గదిలో తమతోటి విద్యార్థులకు విద్యను బోధిస్తున్న సమయంలో వారినుండి వచ్చిన స్పందన జీవితంలో మరువలేనిదని,ఉపాధ్యాయులగా మారిన పలువురు విద్యార్థులు పేర్కొన్నారు.తమ గురువుల ప్రోత్సాహంవల్లనే తాము ఉపాధ్యాయ వృత్తికి ఉండే విలువల గురించి తెలుసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చిన్నికృష్ణ,ఉపాధ్యాయులు అనుష,రాంప్రసాద్,హరీష్,సునీత,శేఖర్,అఖిల,క్రిష్ణవేణి,ఎస్ఎంసి చైర్మన్ సత్యనారాయణ,హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్ వెంకట్‌స్వామిగౌడ్,గ్రామ పెద్దలు సయ్యద్‌గౌస్,అబ్జల్,సల్లావుద్దీన్,తదితరుల పాల్గొనగా, ప్రధానోపాధ్యాయులుగా స్నేహార్థ,జిల్లా కలెక్టర్‌గా కె చరణ్య,డిఇఓగా సాత్విక్‌గౌడ్, ఎంఇఓగా అరవింద్,వ్యాయామ ఉపాధ్యాయులుగా కార్తిక్,ఆల్యా, ఉపాద్యా యులుగా విధులు నిర్వహించిన ధీక్ష,సాత్విక, గణేశ్వం, జశ్వంత్, అపూర్వ, తనూజ్, హర్షిత్ తదితరులకు బహుమతులను అందించారు.



పూడూరు మండలం కడ్మూరు ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి చేసిందేమిలేదు

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక**

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పులు తప్ప అభివృద్ధి చేసిందేమిలేదని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు హాత్ సే హాత్ జోడో కార్యక్రమం లో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు కత్తి కార్తిక మంగళవారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం అమె మాట్లాడుతూ 2014కు ముందు 64 లక్షల కోట్ల అప్పు ఉంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన 8 యేండ్లలో కోటి 72 కోట్ల అప్పు చేసిన ప్రజకలు ఒరిగిందేమిలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి కార్పోరేట్ సంస్థలకు ఊడిగంచేస్తుందన్నారు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో దేశంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దేశంలో అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీశ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి


ఆర్డీవోకు వినతి పత్రం అందిస్తున్న బిఎస్‌పి నాయకులు

**హుస్నాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులకుకాకుండా ఉద్యోగులకు, ఇళ్లు, భూములు ఉన్నవారికే కేటాయించారని, నిర్మించిన ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బహుజన్ సమాజ్‌పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనగందుల శంకర్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఆర్డీవో అనంతరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**


సిఎం కెసిఆర్ ట్రోఫీ టోర్నీ జెర్సీలను అవిష్కరిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌కు సిద్దిపేట స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియం వేదికవుతుందని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఈనెల 16 నుంచి నిర్వహించతలపెట్టిన సిఎం కెసిఆర్ ట్రోఫీ టోర్నీకి సంబంధించిన జెర్సీలను మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, టోర్నమెంట్ నిర్వాహకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్‌లతో కలిసి స్టేడియంలో మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేట పరిసర ప్రాంతాల క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం అందుబాటులోకి వచ్చిదంటే కారణం మంత్రి హరీష్‌రావేనని తెలిపారు. సిఎం కెసిఆర్ ట్రోఫీలో 373 టీంలు 5 వేల పైచిలుకు క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. టోర్నీమెంట్‌ను మంత్రి హరీష్‌రావు, హీరో నాని, క్రికెట్ క్రీడాకారుడు అంబటి రాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో నిర్వహించిన సిఎం కెసిఆర్ ట్రోఫీ అధారంగా క్రీడాకారులు రంజీలలో సైతం ఎంపికయ్యారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు వంగ తిరుమల్‌రెడ్డి, క్రీడాకారులు విజయ్(బజ్జి), మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం


వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**నంగునూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లేశం అన్నారు. మంగళవారం మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డితో కలిసి మండలంలోని నర్మెట గద్దలాయ చెరువులో వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో నీటి విస్తీర్ణం పెరగడంతో 18 యేండ్లు నిండిన ప్రతి మత్స్య కార్మికునికి సభ్యత్వం కల్పించాలన్న ఉద్దేశ్యంతో వృత్తి నైపుణ్యంపై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వృత్తిపై అవగాహన పెంచుకుంటే జీవనోపాధికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అజీద్, ఎంపిటిసి బాబు, సొసైటీ అధ్యక్షులు గట్టు లక్ష్మయ్య, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు గట్టు బాలయ్య, నర్సింహులు, గుట్టు శ్రీను, కనకయ్య, సిబ్బంది సురేష్‌బాబు, గిరి, ప్రశాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల అబివృద్దే లక్ష్యం : జడ్‌పిటిసి

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తండాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని జడ్పీటీసి సభ్యురాలు మాదవి తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమాశంలో ఆమె మాట్లాడారు. నూతన పంచాయాతీలుగా ఏర్పడిన ఖాజాపూర్‌తండా, గవ్వలపల్లితండా, జంగరాయితండా, కామారం తండా, మిర్జాపల్లి తండా, నార్సింగ్ మండలం సంకాపూర్ తండాలకు ఒక్కో గ్రామ పంచాయాతీల భవన నిర్మాణాలకు 20లక్షల నిదుల చోప్పున మంజూరు అయినట్లు ఆమె తెలిపింది. నిదులు మంజూరుకు కృషి చేసిన మంత్రి హరీష్‌రావ్, ఎమ్మెల్యే పద్మాదెవేందర్ రెడ్డిలకు ఆయా తండాల సర్పంచ్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భారాస పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు బందు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రామాయంపేట మార్కెటింగ్ కమీటి వైస్ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు గోపాల్, రమేష్ తదితరులు పాల్గోన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసి సభ్యురాలు మాధవి

# కేంద్ర పథకాలతోనే గ్రామాల అభివృద్ధి

**-బిజెపి రాష్ట్ర నేత చాడ శ్రీనివాస్‌రెడ్డి**

**అక్కన్నపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి మోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని బిజెపి రాష్ట్ర నేత చాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్కన్నపేటలో శక్తి కార్నర్ సమావేశం మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి ఆధ్వర్యంలో నిర్వహించగా సమావేశానికి శక్తి ఇన్‌చార్జ్ రవిందర్, కృష్ణలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకే శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రస్తుతం దేశంలో ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ అత్యధికంగా జరగడం హర్షించదగ్గ విషయమన్నారు. బిజెపి పాలన



మాట్లాడుతున్న చాడ శ్రీనివాస్‌రెడ్డి

లో దేశానికి ఎప్పుడూ లేని విధంగా గౌరవం దక్కిందని గుర్తుచేశారు. బేటీ బజావో, బేటి పడావో పథకం ద్వార కాన్పు అయిన మహిళలకు కు కేంద్ర ప్రభుత్వం 6వేల ఆర్థిక సహాయాన్ని, రాష్ట్రంలో మరో ఆరు వేలు కలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కిట్ పేరిట 13వేలు అందిస్తామని హామీఇచ్చి మూడేండ్లు గడుస్తున్నా అందిచడంలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో దళితులకు అందిస్తున్న దళిత బంధు పథకం అర్హులకు అందడం లేదని, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే అందిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రం అప్పుల కుప్పగా మరిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఏవిధంగా నష్టపోతున్నారో పార్టీ, నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి విజయ్‌పాల్‌రెడ్డి, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, శ్రీను, బిజెవెఎం మండల అధ్యక్షుడు కొయ్యడ కార్తీక్, నాయకులు నరేంద్ర, తిరుపతి, రవిందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్**

**కోహెడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీరాములపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో మంగళవారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుధగోని ప్రశాంత్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు.

**యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ**

శ్రీరాముపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా సుదగోని ప్రశాంత్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా జాగిరి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఎడమల్ల శేఖర్, కోశాధికారిగా జాగిరి శివ, ప్రచార కార్యదర్శిగా గడ్డం శశిధర్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులుగా వేముల శ్రీధర్‌లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సుదగోని శ్రీధర్, అరవింద్, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్, మ్యాకల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీని మరింత పటిష్టం చేయడానికి సైనికుల్లా పని చేయాలన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కార్యక్రమంలో పోలు శ్రీనివాస్, బూర వీరేశం, రేవన్‌రెడ్డి, చిట్యాల శ్రీనివాస్, బోయిని కొమురయ్య, సుధగోని లక్ష్మీనారాయణ, రచూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బోగ్ బండార్‌కు మంజులరెడ్డికి ఆహ్వానం


మంజులరెడ్డికి సేవాలాల్ చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 284వ జయంతిని పురస్కారించుకుని హుస్నాబాద్ మండలంలోని బల్లునాయక్‌తండాలో ఈనెల 19న నిర్వహించనున్న బోగ్ బండార్ కార్యక్రమానికి రావాలని సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డిని సేవాలాల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్‌రాథోడ్, జిల్లా అధ్యక్షులు నాగ రాజు మంగళవారం మంజులక్క యువసేన కార్యాలయంలో మంజులరెడ్డిని కలిసి సేవాలాల్ చిత్రపటానికి అందించి ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## హత్నూర మండలంలో ప్రారంభమైన "హాత్ సే హాత్ జోడో"


హత్నూర మండలంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** హత్నూర మండలం కోడిపాక, నాగారం, శేర్‌ఖాన్‌పల్లి, రొయ్యపల్లి, అకంచగూడెం గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో "హాత్‌సే హాత్ జోడో" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక నిర్ణయాలను, మోసపూరితహామీలతో ప్రజలకు జరిగిన అన్యాయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, మండల పార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి కిష్టయ్య, హత్నూర మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యం, కృష్ణ, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వన్, మైనార్టీ కార్యదర్శి హకీం, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, జ్యోతిసురేష్ నాయక్, శ్రీనివాస్ గుప్తా, కొన్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేర్‌ఖాన్‌పల్లి గ్రామంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షులు పి కిష్టయ్య తెలిపారు.

## ద్వాదశ జ్యోతిర్లింగాలకు పూజలు చేసిన శివ స్వాములు

**సదాశివపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** శివ స్వాములు భక్తులు శివనామ స్మరణలతో, పాటలతో, భజనలతో సదాశివపేటలోని సంగమేశ్వర దేవాలయం మారుమ్రోగింది. సోమవారం సాయంత్రం 6 గంటలకు నుండి రాచన్న గురుస్వామి ఆధ్వర్యలో లింగరూపమైన సంగమేశ్వర స్వామికి శివ స్వాముల చేత శాస్త్రోక్తంగా రుద్రాభిషేకం చేశారు. అనంతరం జ్యోతిర్లింగాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పడిపై 12 జ్యోతిర్లింగాలను ఉంచి పలు పుష్పాదులతో, దీపాలతో, అలంకరించారు. రాచన్న గురుస్వామి దంపతులు, మల్లేశం గురుస్వామి దంపతులు, సురేష్ గురుస్వామి దంపతులు, సుభాష్ గురుస్వామి దంపతులు కలిసి ద్వాదశ జ్యోతిర్లింగాలకు విశేషంగా పూజలుచేసి హారతినిచ్చారు. అనంతరం భక్తులకు హారతినిచ్చి తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ సందర్భంగా రాచన్న గురుస్వామి మాట్లాడుతూ భక్తితో ఎవరు వేడుకున్న వారి సమస్యలను వెంటనే పరిష్కరించి భక్తవత్సలుడైన ఆ పరమేశ్వరుడి గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. బందాలు, బాంధవ్యాలకు దూరంగా ఉంటూ నియమ నిష్ఠలతో 41 రోజుల పాటు అనునిత్యం శివనామ స్మరణతో లింగరూపుడు అయినా ఆ మల్లికార్జున స్వామికి అభిషేకం చేయడం ఎంతో ఆనందంగా ఉందని శివమాల వేసుకున్న 35 మంది శివ స్వాములు అన్నారు. బాధ్యతలు మరిచి చిల్లరగా తిరిగిన నా జీవితం శివమాల వేసుకున్న తర్వాత కుటుంబంతో ఆనందంగా ఉన్నానని గంగారం గురుస్వామి అన్నారు. శివదీక్ష తీసుకున్న తరువాత కుటుంబ పరంగాను ఆరోగ్యపరంగానూ, వ్యాపార పంరగాను చాలా మార్పులు జరిగాయని సురేష్ పంతులు, సంగమేశ్వర్, బాల్‌రాజ్, రమేష్, రాజశేఖర్, వెంకటేశం, శ్రీనివాస్, శంకర్, టైలర్ శ్రీనివాస్, మల్లేశం, ప్రదీప్, డ్రైవర్ రాజు, వెల్డింగ్ రాజు, కార్పెంటర్ రాజు, వీరన్న, రవి, సుధాకర్, విశ్వనాథం, సంగమేశ్వర్ ఈ మహా పడిపూజ కార్యక్రమంలో ఆలయ పూజారి మోహన్రావు పంతులు నారాయణరావు పంతులు భక్తులు పాల్గొన్నారు.


రేణుకఎల్లమ్మ దేవాలయంలో పూజలునిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

## ఆలయంలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధి సూరారం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి మంగళవారం పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ప్రతి ఒక్కరికి దైవచింతన ఉండాలని అన్నారు. ఆయన వెంట సర్పంచ్ నీరజ, నాయకులు గంగా నరేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్, జీవన్, పవన్, కిష్టయ్య, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## రామంచ పాఠశాలను సందర్శించిన డిఈవో

**చిన్నకోడూరు, ఫి బ్రవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామంచ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వివిధ విషయాలపై ప్రశ్నించి జవాబులు రాబట్టారు. 5వ తరగతి విద్యార్థులను అంగ్ల పాఠ్యాంశాన్ని చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. నిర్మాణం, మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై ఎఫ్ఎల్ఎన్, విద్యార్థుల వివరాలు, తరగతి పాఠశాల గ్రేడింగ్‌లపై సమీక్షించారు. రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, రవీందర్‌రెడ్డి, రాములు, సురేష్‌కుమార్, సునీత, దేవకి, వాణి తదితరులు ఉన్నారు.

## సత్యసాయి సౌజన్యంతో రగ్గుల పంపిణీ

**చిన్నకోడూరు, ఫి బ్రవరి 14, ప్రభాతవార్త :** పేదలు, వృద్దులకు చేయూతను అందించేందుకు సత్యసాయి సేవా సమితి సహాయం చేయడం గొప్ప విషయమని రామంచ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్ అన్నారు. రామంచ ప్రాథమిక పాఠశాలలో సిద్దిపేట సత్యసాయి సేవా సమతి సౌజన్యంతో అందించిన పది రగ్గులను వృద్దులు, నిరుపేదలకు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి ఎన్నోసేవా కార్యక్రమాలు చేపడుతూ సమాజాభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. గ్రామంలోని పేదలకు, వృద్దులకు రగ్గులు పంపిణీ చేసినందులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాములు, వై.వి.సురేష్‌కుమార్, సునీత, దేవకి, వాణి పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న వెంకట్ గోపాల్ తదితరులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ప్రదాన రోడ్డుల్లో జరుగుతున్న పారి శుధ్య పనులను మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్ పరిశీలించారు. ముఖ్యంగా సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ ప్రధాన రోడ్డులోని జగదాంభ ఆలయం ప్రాంతంలో మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందిచే ఆ ప్రాంతమంతా చెత్తా చెదారాలు లేకుండా పరిశుభ్రం చేస్తున్నారు. ఈసందర్భంగా మున్సిఫల్ కమీషనర్ పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతమంతా పరిశుభ్రం చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తో పాటు బంజారా నాయకులు ఉపాధ్యాయులు సామ్యానాయక్, మున్సిఫల్ సిబ్బంది మధు, సల్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం పన్ను వసూళ్లు కావాలి

**జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

**సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 28లోగా వందశాతం పన్ను వసూళ్లు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఏపీడీలు, డిఎల్‌పిఓలు, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గం ఎంపీఓలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు వివిధ అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమాలపై ఆయా అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తడి, పొడి చెత్త అమ్మకంతో గ్రామపంచాయతీలకు ఆదాయం సమకూరాలని తెలిపారు. ట్యాంకర్ ద్వారా మొక్కలకు వాటరింగ్ చేయడంతో ఉపాధిహామీ పథకంలో ప్రతి గ్రామ పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాస్ రావు, జెడ్పిఈసీఓ ఎల్లయ్య, అదనపు పీడీలు, డిఎల్‌పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట

## ఆర్టిజన్ కార్మికులు ధర్నా

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మంగళవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట డివిజన్ పరిధిలో ఉన్న ఆయా మండలాల విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు మధ్యాహ్నం విరామం ధర్నా నిర్వహించారు. హెచ్ 82 యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పలు డిమాండ్లు అమలు చేయడంలో విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులు డివిజన్ అధికారి రమేష్ చంద్రకు పలు డిమాండ్లపై వినతిపత్రం అందజేయడం జరిగింది. తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్-హెచ్82, సిఎండి ప్రభాకర్ రావు, 29 డిమాండ్స్ పై లంచ్ హరవ్ ధర్నా లెటర్ ఇవ్వడం జరిగింది. 2022 ఏప్రిల్ నుండి రావాల్సిన పిఆర్‌సి అమలు చేయాలని, ఆర్టిజన్స్ ఎపిఎస్‌ఈబి రూల్స్ వర్తింపజేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజన్స్ కాకుండ మిగిలి పోయిన 136 కాంట్రాక్ట్ కార్మికులని ఆర్టిజన్స్ గుర్తించాలని, ఆర్టిజన్స్‌లను అన్‌లిమిటెడ్ మెడికల్ సదుపాయం కల్పించాలని, పర్సనల్ పేని బేసిక్‌లో కాలుపాలని, పై సమస్యలను పరిష్కరించకుంటే ధర్నాలను ఉదృతం చేస్తామని వారు ఆవేధన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివజన్ అధ్యక్షులు రఘు, ప్రధాన కార్యదర్శి మౌలానా, శ్రీశైలం, సుధాకర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా మల్లిఖార్జునరెడ్డి

**హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా అయిలేని మల్లిఖార్జునరెడ్డిని నియమిస్తూ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతోపాటు హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు పిట్ట రాంరెడ్డి, సత్యవతి, జిల్లా నాయకులు రాంలింగారెడ్డి, కుమార్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**అక్కన్నపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన గంగధరి కనుకవ్వ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ది కమిటి బుధవారం అంత్యక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన వారి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ 5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దల రమేష్, ఉపసర్పంచ్ పోశెట్టితో పాటు గ్రామ అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన పత్తి రవి అనారోగ్యం కారణంగా మరణించారు. విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితోపాటు స్థానిక సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఉపసర్పంచ అంజయ్య, గజ్వేల్ ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మిరుదొడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** రుద్రారం గ్రామానికి చెందిన కన్న రాములమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిజెపి నాయకులు మల్లన్నగారి బిక్షపతి కుటుంబానికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు మెరుగైన వైద్య చికిత్స కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్స్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**బెజ్జంకి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా వార్డెన్లు హాస్టళ్లలోనే ఉండి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి సంగెం మధు, జేరిపోతుల జనార్ధన్‌లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని వారు సందర్శించి విద్యార్థులతో కలిసి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో వార్డెన్లు సరిగా తమ బాధ్యతలు నిర్వహించడం లేదన్నారు. స్థానికంగా ఉంటూ విద్యార్థుల బాగోగులు చూసుకోవాల్సిన వారు వారానికి రెండు లేదా మూడు సార్లు మాత్రమే హాస్టళ్లకు వస్తున్నారని వార్డెన్లు తీరు మార్చుకోవాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈనెల 20 నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి విద్యార్థులతో కలిసి నిద్రిస్తామన్నారు. బాధ్యతగా లేని వార్డెన్లపై నిఘా పెడుతామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగుపై అవగాహన పెంచాలి

**శిక్షణ కలెక్టర్ ఫైజా అహ్మద్**

**నంగునూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని శిక్షణ కలెక్టర్, నంగునూర్ ఇంచార్జి ఎంపిడిఓ ఫైజా హమ్మద్ అన్నారు. రెండో విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంగునూర్ మండలం వెంకటాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. గ్రామంలో విస్తృతంగా ప్రచారంచేసి ప్రతి ఒక్కరికీ నేత్ర వైద్యం అందేలా చూడాలన్నారు. అవగాహన లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాలో చాలా మంది కంటి పరీక్షలు చేయించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరిని కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకునేలా చూడాలన్నారు. కంటి వెలుగు శిబిరం వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్‌పేట ప్రాథమిక అరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ నాయక్, క్యాంపు ఇంచార్జి డాక్టర్ శివకేశవరెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎఎన్ఎంలు సావిత్రి, స్వర్ణలత, కవిత, హెల్త్ అసిస్టెంట్ లింగంగౌడ్, మల్లేశం, అశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్‌పేటభూంపల్లి మండలానికి నూతన ఎస్ఐగా గంగరాజు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా గంగరాజు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు నర్సపూర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి భూంపల్లి పోలీస్ స్టేషన్‌కి బదిలుపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విగాతం కలిగిస్తే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదన్నారు.

## మున్నూరు కాపు యువక మండలి కమిటీ ఏర్పాటు

**నర్సాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మున్నూరు కాపు యువక మండలి అధ్యక్షుడిగా సతీష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సాపూర్ మున్సిపాలిటీలో మున్నూరు కాపు యువక మండలి కమిటీని మంగళవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈమేరకు నర్సాపూర్ మున్నూరు కాపు యువక మండలి అధ్యక్షులుగా బాదె సతీష్ కుమార్ ఎన్నికకాగా ఉపాధ్యక్షులుగా బాదె అరుణ్, బాదె ప్రశాంత్, గుండం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా గుండం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా సంగసాని నరేశ్, పిల్లి బాస్కర్, బాదె వెంకటేశ్, కోశాధికారిగా పిల్లి శ్రావణ్‌కుమార్, ఏకగ్రీవంగా ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా పిల్లి సంతోష్ కుమార్, భుజంగం సాయికుమార్, నాయిని నవీన్‌కుమార్, పిల్లి నర్సింలు, సంగసాని క్రాంతి, కొండ మారుతిలను ఎన్నుకోడం జరిగింది. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండం శంకర్, మున్నూరు కాపు సంఘం జర్నలిస్టుల పోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌కుమార్, సహాయ కార్యదర్శి బాదె బాల్‌రాజు, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు సంగసాని నర్సింగరావు, నాయకులు పిల్లి వెంకటరమణ, పిల్లి భూమేశ్, కొండా శ్రీకాంత్, ఆకుల సుధాకర్, ఆకుల అర్జున్, పిల్లి సదానంద్ తదితరులు పాల్గొన్నారు.


మున్నూరు కాపు యువక మండలి కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు

## ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య

**వర్గల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** జీవితంపై విరక్తి చెందిన వృద్ధుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వర్గల్ మండలం వేలూరు గ్రామంలో జరిగింది. గౌరారం ఎస్ఐ సంపత్‌కుమార్ కథనం ప్రకారం వేలూరు గ్రామానికిచెందిన బగ్గి చంద్రయ్య(62) వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. అతడికి ఇద్దరు భార్యలు, ఒక కొడుకు, ఇద్దరు కూతుర్లు ఉండగా మొదటి భార్య కరోనా సమయంలో చనిపోయింది. చంద్రయ్య మద్యానికి బానిసై రెండవ భార్యతో తరచూ గొడవపడుతుండడంతో రెండవ భార్య ఇంటి నుండి వెళ్ళిపోయింది. కొడుకు, కూతుర్లకు వివాహాలు జరుగగా కొడుకు గజ్వేల్‌లో ఉంటున్నాడు. దీంతో ఇంటివద్ద ఒక్కడే ఉంటుండగా మంగళవారం మధ్యాహ్నం సమయంలో రెండవ కూతురు నాగేశ్వరికి ఫోన్‌చేసి నేను బ్రతకలేను చనిపోతానని ఇంట్లో ఉన్న ఫ్యాన్ కొండికి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మృతుని తమ్ముని కుమారుడు నవీన్ అక్కడికి వెళ్ళి చూడగా అప్పటికే ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. మృతుని తమ్ముడు సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట : ఎమ్మెల్యే



కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మనూర్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 58 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని సంక్షేమ పథకాలు కేవలం ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. గత ప్రభుత్వాల హయాంలో అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందేవని, ప్రస్తుతం పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మెహన్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విట్టల్ రావు, ఆర్ఐ తాజుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్సన్, ఐకెపి ఏపియం వంశీకృష్ణ, రైతు సమ న్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్ శివాజీరావు, అంబికా నర్సింలు, రాజేందర్‌రావు, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, పెంటయ్య, కో-ఆప్షన్ సభ్యులు సలీం, నాయకులు అభిషేక్ శెట్కార్, పి.సంగప్ప, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఏడుపాయల హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## ఏడుపాయల వనదుర్గమ్మ ఆదాయం రూ. 20.45లక్షలు

**పాపన్నపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గామాత ఆలయ హుండీని మంగళవారం లెక్కించారు. ఆలయానికి చేరుకున్న భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి 20,45,746 రూపాయలను సమర్పించుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ సూపరింటెండెంట్ వివరాజ్, ఇన్‌స్పెక్టర్ రంగారవు, ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఇఒ సార శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆలయంలోని గోకుల్‌షెడ్‌లో శ్రీభ్రమరాంభికా సేవా సమితి ఆధ్వర్యంలో 26 రోజుల హుండీని లెక్కించినట్లు వివరించారు. అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న బంగారం, వెండి ఆభరణాలు మినహా నగదు రూపంలో 20లక్షల 45వేల 746 రూపాయలు సమకూరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భ్రమరాంభికా , రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు సునితారెడ్డి, ధర్మకర్తలు మనోహర్, మోహన్‌రావు, వెంకటేశం, పెంటయ్య, సాయిలు, యాదయ్య, బాగారెడ్డి, చక్రపాణి, నాగభూషణం, సిద్దయ్య, ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, రవి, నర్సింలు, యాదగిరి మహేష్, నగేష్, సూర్య శ్రీనివాస్, శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బహుజన రాజ్యమే
### -బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్


ప్రజలతో మాట్లాడుతున్న బిఎస్‌పి రాష్ట్ర కార్యవర్గసభ్యులు సిద్దు రావణ్

**ఝరాసంగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రానున్నది బహుజన రాజ్యమే అని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్దు రావణ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మేదపల్లి, ఈదులపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులతో కలసి గ్రామాల్లో పర్యటించారు. అంబేద్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకుపోవడమే ఎజండగా బిఎస్‌పి రథ సారధి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ పని చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో పార్టీ బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలోనే గ్రామ స్థాయిలో కమిటీలు వేయనున్నామన్నారు.

## ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు
### -మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


ఎల్లమ్మ దేవతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రూ.5లక్షల మంజూరు చేయనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మల్లంపేటలో ఎమ్మెల్యే నూతనంగా నిర్మించి ప్రతిష్ఠించిన ఎల్లమ్మ దేవతకు పూజలు నిర్వహించారు. గౌడ కులస్థుల ఆరాధ్య దైవం సర్వాయి పాపారాయుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌడ కులస్థులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటోందన్నారు. ఎమ్మెల్యే వెంట జడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, సర్పంచ్ బాపురెడ్డి, మండల గౌడ సంఘం అధ్యక్షులు బాబాగౌడ్, స్థానిక సంఘం నాయకులు ఉస్మాన్‌గౌడ్, లక్ష్మాగౌడ్, చెన్నగౌడ్, సాయిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, పందరిగౌడ్, వీరేందర్‌గౌడ్, సత్యగౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్ల దేవస్థానంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రత్యేక పూజలు
### -రూ. 51 వేల విరాళం అందజేసిన కల్లూరి హనుమంతరావు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, హనుమంతరావు

**మెదక్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** శివ్వంపేట మండల పరిధిలోని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దంపతులతో పాటు కేహెచ్ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో సార శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆంజనేయశర్మ నిర్వహించిన హోమం యంత్ర యాజ్ఞంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్లూరి హనుమంతరావు దేవస్థానానికి అవసరమయ్యే పెయింటింగ్‌కు గాను రూ. 51 వేల ఆంజనేయ శర్మకు అందజేశారు. ప్రతి రోజు విధంగా మంగళవారం పెద్దఎత్తున భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. దేవస్థానం పాలకమండలి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు దేవదత్తు శర్మ, అర్చకులు శ్రీ వత్సవ శర్మ, ప్రభురాజ శర్మ, దేవిశ్రీశర్మ, సిబ్బంది రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకం ప్రజలకు వరం లాంటిది
### -శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ

**మెదక్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** కంటి వెలుగు పథకం ప్రజానికానికి వరంగా ఉందని, ప్రజలందరూ సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. కొత్తపేట రూప్లా తండా గ్రామ పంచాయితీ పరిధిలో సర్పంచి దేవావత్ రామ్‌సింగ్, ఎంపీడీవో నవీన్‌కుమార్‌లతో కలిసి ఎంపీపీ హరికృష్ణ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ వైద్యాధికారులు అందుబాటులో ఉంటూ చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు, కంటి అద్దాలు పంపిణీ చేస్తారని ఆయన అన్నారు. వంద రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధిలో కూడా శివ్వంపేట మండలం ముందంజలో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు వినోద్‌కుమార్, సర్పంచి దేవావత్ రామ్‌సింగ్, మాజీ సర్పంచి రూప్లా నాయక్, పంచాయితీ కార్యదర్శి మల్లేష్, నాయకులు లక్ష్మణ్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



క్యాన్సర్ నివారణ, డీవార్మింగ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యం
### -మండల వైద్యాధికారి రమేష్

**కొల్చారం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యం అని, క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని కొల్చారం వైద్యాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. మంగళవారం కొల్చారంలో క్యాన్సర్ నివారణ, డీవార్మింగ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కొల్చారంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నివారణ, డీవార్మింగ్‌పై అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో క్యాన్సర్‌ని ఏ విధంగా అరికట్టవచ్చని విధానాన్ని వివరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమేష్ ప్రజలకు క్యాన్సర్ నివారణ, డీవార్మింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యం అని, క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తిస్తే నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్‌రెడ్డి, రాజాగౌడ్, కారోబార్ ప్రభాకర్, పంచాయితీ కార్యదర్శి నగేష్, ఆరోగ్య సిబ్బంది సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జంగమయ్య గుట్ట జాతర


మహంతయ్య స్వామి ఆశీర్వదిస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని శ్రీకోటి బిల్వలింగేశ్వరమఠం శ్రీగురు గంగాధరస్వామి 27వ వార్షిక బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా ముగిశాయనిషటస్థల బ్రహ్మశ్రీ శివయోగి శివాచార్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన ప్రారంభమైన జంగమయ్యగుట్ట శ్రీకోటి బిల్వలింగేశ్వర మఠంలో నిర్వహించిన బ్రహోత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు చండీహోమం, నిత్య రుద్రాభిషేకము డాక్టర్ మహంతయ్య స్వామిచే దేవి పురాణ ప్రవచనాలు నిర్వహించడం జరిగిందన్నారు. చివరిరోజు మహంతయ్య స్వామి అర్చకత్వంలో పార్వతి పరమేశ్వర కళ్యాణముతో జాతర ఉత్సవాలు ముగిశాయని షటస్థల శివయోగి శివాచార్య అన్నారు. దేవి పురాణము, కళ్యాణ మహోత్సవంలో అర్చకత్వం నిర్వహించిన మహంతయ్య స్వామిని జంగం మహేష్ స్వామి, విజయ్‌స్వామిలను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ భక్తులు, భజన భక్తులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అమర జవాన్లకు ఘన నివాళులు


అమరవీర జవాన్ల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పుల్వామా ఉగ్రవాద దాడిలో అమరులైన అమరవీర జవాన్లకు మంగళవారం హిందూ సంఘాలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం పట్టణంలోని పాత చెక్‌పోస్టు సమీపంలోని అమర్‌జవాన్ విగ్రహం వద్ద పూల మాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల బాధ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ రక్షణ కొరకు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ సంఘాలు సంఘటింగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా హిందూ సంఘాల సభ్యులు, విశ్రాంత ఆర్మీ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి అభివృద్ధికి చేయూత అందిస్తాం : జడ్పీటిసి

**గుమ్మడిదల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని ఎల్లమ్మ గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలకు జడ్పీటిసి సభ్యులు కుమార్ గౌడ్, స్వాతి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి 31,116 రూపాయలను అందచేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నిరంతరశ్రమతో దేవాలయాల అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడి అభివృద్ధికి విరాళం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఎల్లమ్మ గుడి నిర్మాణం, విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఏటూ జడ్ యూత్ సభ్యుల తొట్టెల ఊరేగింపుకు రూ. 10వేల బిఆర్ఎస్ జిల్లా యువనేత మాజీ ఉప సర్పంచన నరేందర్‌రెడ్డి ఆర్థికసహాయం అందచేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ఆదుకునేందుకు రౌండ్ ద క్లాక్‌గా తన తలుపులు తెరిచే ఉంటాయన్నారు. కార్యక్రమంలో సరెడ్డి గారి సంజీవరెడ్డి, పడమటి రవీందర్‌రెడ్డి, నిమ్మ సంతోష్ రెడ్డి, చిమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, సప్పటి భాస్కర్, కాశవైన బద్రి, ధనంజయులు, శ్రావంత్‌రెడ్డి, ఏటూ జడన యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

**మెదక్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రేగోడ్ మండల పరిధిలోగల కొండాపూర్, ప్యారారం గ్రామాలలో మంగళవారం యాసంగి పంటలను వ్యవసాయ అధికారి జావీద్ పరిశీలించారు. వరి, జొన్న పంటలను పరిశీలించడం జరిగింది. జొన్న పంటలో ఎక్కువగా ఈ సమయంలో మొవ్వ పురుగును గమనించడం జరిగింది. వీటి నివారణకు క్లోరంత్రానిలిప్రోల్ మందును ఎకరాకు 80 ఎంఎల్, 200 లీటర్స్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. వరి పంటలో కాండంతోలుచు పురుగు (మొవ్వపురుగు) కాండం తోలుచు పురుగు(మొవ్వపరుగు) ఈ దశలో ఎక్కువగా ఆశిస్తుంది. దీని నివారణను కార్టప్ హైడ్రాక్లోరైడ్ 4 జీ గుళికలు 8 కెజి ఎకరాకు లేదా క్వినాల్ ఫాస్ 2 ఎంఎల్ లీటర్ వాటర్ అనే రసాయన మందులను పిచికారి చేసుకోవాలని రైతులకు చెప్పారు. కార్యక్రమంలో ఎఈఓలు సునీల్ కుమార్, వినిత్‌కుమార్ రైతులు పాల్గొన్నారు.


స్వామి వారికి వెండి నాగాభరణాన్ని అందజేస్తున్న దృశ్యం

## స్వామివారికి వెండి నాగాభరణాన్ని అందజేత

**సదాశివపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని సంగమేశ్వర ఆలయ భక్త బృందం సౌజన్యంతో 3.5కేజీల వెండి నాగాభరణం పూజారులు మోహన్‌రావు, నారాయణరావులకు నాగాభరణాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మా భజన భక్త బృందం స్వామి వారికి వెండి నాగ భరణం చేయించడం సంతోషకరమన్నారు. పార్వతి పరమేశ్వరుని కృపతో భక్తులందరిని చల్లంగా చూడాలని వేడుకుంటున్నామన్నారు. నాగదోషం ఉన్నవారు ఈ ఆభరణం సమర్పించుటవల్ల దోషాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం ఇలాంటి దైవ కార్యక్రమంలో భక్తులు దాతలుగా ముందుకు రావాలని కోరుకుంటున్నామన్నారు.

## 17వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

**సదాశివపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని 17వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఆ వార్డు కౌన్సిలర్ శాహెజ్డి బేగం, అబ్దుల్ వాజీద్ జున్ను అధ్వర్యంలో వార్డులోని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కండ్ల జోడ్లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శాహెజ్డి బేగం మాట్లాడుతూ వార్డులోని ప్రజలందరికి అవసరమైన మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాజీద్ జున్ను, మహ్మద్ జమీల్, ఆర్‌పి పద్మ, అబ్దుల్ జబ్బర్ పాల్గొన్నారు.

## గంగ్వార్‌లో బిజెపి భరోసా కార్నర్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ప్రజా గోస బిజెపి భరోసా కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్, జిల్లా అధికార ప్రతినిధి పి సుదీర్ కుమార్, పూల సంతోష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పార్టీ అభ్యున్నతికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కార్యకర్తలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌రావు పాటిల్, నాయకులు మల్లేష్, ఓంకార్ యాదవ్, నాగిరెడ్డి, విశ్వనాథ్, అశోక్, శ్రీకాంత్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌చారి పాల్గొన్నారు.

## గేయరచయితకు ఘనంగా సన్మానం


గేయరచయితను సన్మానిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** తెలుగు సాహిత్యంలో ఉత్తమ గ్రంథాలకు తెలుగు విశ్వవిద్యాలయం సాహిత్య పురస్కారాలను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2020 సంవత్సరానికి గానుత తెలుగు సాహిత్యంలో వివిధ భాగాల్లో ఉత్తమ గ్రంథాలకు సాహితి పురష్కారాలు ప్రకటించింది. ఇందులోభాగంగా మండలంలోని బొంతపల్లి గ్రామానికి చెందిన కవి రచయిత గాయకులు వడ్డే ముఉద్దంగుల ఎల్లన్న వ్రాసిన సిబ్బండ నాదం గేయం కవిత్తం పుస్తకం సాహిత్య పురష్కారానికి ఎంపికయింది. మంగళవారం హైద్రాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆవరణలో నందమూరి తారక రామారావు కళా మందిరంలో సహితీ పురష్కారాల అందచేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తకాన్ని రచించిన వడ్డే ముద్దంగుల ఎల్లన్నకు ఆచార్య తంగెడ కిషన్ రావు చేతల మీదుగా బి జనార్ధన్‌రెడ్డి, రిటైర్డ్ కలెక్టర్ వెంకటేశ్వరావుఉ, స్టేట్ ఆడిట్ సంచాలకులు చేతల మీదుగా అవార్డును అందచేశారు. కార్యక్రమంలో ఆయా ప్రాంతాల రచయితలు, కవులు, విశ్వవిద్యాలయం సంచాలకులు పాల్గొన్నారు.

## మంగాపూర్‌లో కొనసాగుతున్న సర్వే పనులు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** హత్నూర మండలం మంగాపూర్ గ్రామపరిధిలోని 229 సర్వేనెంబర్‌లో చేపట్టిన భూ సర్వే మంగళవారం నాడు కూడా కొనసాగింది. హత్నూర మండల సర్వేయర్ సంగీత ఆధ్వర్యంలో కొనసాగిన సర్వేలో మంగాపూర్ గ్రామం, మంగాపూర్ పాఠశాల ఏరియాలలో సర్వే కొనసాగింది. ఈ సర్వేనెంబర్లో 380 ఎకరాల భూమికాగా 220 ఎకరాలు పట్టాభూమి, మిగతభూమి ప్రభుత్వభూమిగా ఉంది.

## నేషనల్ మార్ట్‌కు రూ. 5 వేలు జరిమాన

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని నేషనల్ మార్ట్‌లో సంగారెడ్డి మున్సిపాలిటీ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. కొన్ని ప్యాకెట్లను పరిశీలించగా అందులో పురుగులు ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. వీరితోపాటు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కూడా తనిఖీ చేశారు. ఆయన కొన్ని శాంపుల్స్‌ను సేకరించి పరిశీలిన కొరకు ల్యాబ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. పురుగుల పదర్థాలు అమ్మినట్లు తెలడంతో మొదటి విడతగా నేషనల్ మార్ట్‌కు 5 వేల రూపాయలు జరిమాన విధించినట్లు మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.


నేషనల్ మార్ట్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు


వీరజవాన్లకు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ అజిత తదితరులు

## సుల్తాన్‌పూర్‌లో వీర జవాన్లకు ఘన నివాళులు

**చౌటకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీరజవాన్లకు మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లోని జేఎన్టీయూహెచన ఫార్మసీ కళాశాలలో ఘనంగా నివాళులర్పించారు. కళాశాలలో వీర జవాన్ల చిత్రపటాలకు పూజలు నిర్వహించి నివాళులర్పించారు. జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామాలో 43 మంది జవాన్లు భారత దేశం కోసం జిహాది ఉగ్రవాదుల ఆత్మాహుతి బాబు పేలుళ్ల వీర మరణం పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ యం అజిత గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శోభారాణి, డిప్యూటీ రిజిస్టార్ జి బాపూజీ, ఫిజికల్ డైరెక్టర్ సునీల్ కుమార్‌గౌడ్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి : ఎంపిపి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వరస్వామి జాతర ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలోని భవనంలో నిర్వహించిన ఆయా శాఖల అధికారుల సమీక్ష సమావేశంలో తహశీల్దార్ చరణ్‌సింగ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. బండ్ల ఊరేగింపురోజు పరిసర గ్రామాల ప్రాంత ప్రజలు, ఎడ్లబండ్ల నిర్వాహకులు, ప్రజలందరూ జాతరను విజయవంతం చేయడానికి సహకరించాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వికాస్, ఆర్ఐ ప్రభాకర్, ఆలయ కమిటీ చైర్మన్ పద్మ బాపురాజు, పట్టణ సర్పంచి సత్యనారాయణ, ఆలయ కమిటీ బాధ్యులు ప్రకాష్, శంకర్‌గౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, కొత్తపేట శంకరయ్య, సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి జహీరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులు
### -ఏడుపాయల, ఝరాసంగంకు బస్సు సౌకర్యం

**జహీరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని జహీరాబాద్ టిఎస్ఆర్టీసి డిపో నుంచి మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయానికి, జహీరాబాద్ నియోజకవర్గం మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ పి రజనీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 17వ తారీఖు నుంచి 21వతేదీ వరకు డిపో నుంచి ఆలయా ఆలయాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు వివరించారు. జహీరాబాద్ నుంచి ఏడుపాయలకు పెద్దలకు 180 రూపాయలు, చిన్నారులకు 100 రూపాయలు, ఝరాసంగంకు పెద్దలకు 40 రూపాయలు, పిల్లలకు 20రూపాయల చార్జీలను వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ రజనీ కృష్ణ వివరించారు.

## కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్, పరిశీలకులు పత్రి రామకృష్ణలు అన్నారు. మంగళవారం ఆరెపల్లి గ్రామంలో నిర్వహించిన శక్తి కేంద్ర స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ కుటుంబ పాలనలో అప్పుల పాలైందని విమర్శించారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను, నెరవేర్చలేని హామీలను ప్రజాక్షేత్రంలో నిలదీయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రావన్‌కుమార్, మంగలి కృష్ణ, అనిల్, సాయిలు, నగేష్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్నూరు కాపు సంఘం నేతలు
### -గట్టమ్మ బస్తీ సంఘానికి రూ.5 లక్షల నిధులు మంజూరుకు హామీ


పద్మాదేవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మున్నూరుకాపు సంఘం నేతలు

**మెదక్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డిని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కొంపల్లి హైదరాబాద్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నూరు కాపు కులస్తుల సామాజిక అవసరాల కోసం భవన నిర్మాణానికి, ఫంక్షన్ హాల్ నిర్మించేందుకు స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేదుకు కృషి చేస్తానన్నారు. గట్టమ్మ బస్తీ సంఘానికి రూ.5 లక్షల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమలో కౌన్సిలర్ అవారి శేఖర్, జిల్లా సంఘం కార్యదర్శి హర్కర్ మహిపాల్, కార్యవర్గం సభ్యులు సింగంశెట్టి తిరుపతి, యువక మండలి జిల్లా కన్వీనర్ పెండల నాగభూషణం, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఆది బలరాం, కోఆర్డినేటర్ వీర్‌కుమార్, పట్టణ సంఘం అధ్యక్షులు పెండ నాగభూషణం, పట్టణ అధ్యక్షులు కొంగటి గట్టేష, కోశాధికారి నాయిని ప్రసాద్, ఉపాధ్యక్షులు కామాటి కృష్ణ, యువక మండలి ప్రధాన కార్యదర్శి కిష్టంగాని శివకుమార్, కోశాధికారి అవారి గౌతమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూల గంగాధర్, ఆయా సంఘాల అధ్యక్షులు కుల్ల నర్సింలు, ఆకుల గంగాధర్, కామాటి రూపేష్, సతీష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు ప్రమాద బీమా సౌకర్యం

**మెదక్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** హెరిటేజ్ డైరీ ద్వారా ప్రతి పాల ఉత్పత్తిదారుడికి ఉచితంగా ప్రమాద భీమా సౌకర్యం కల్పించడబడుతుందని హెరిటేజ్ డైరీ రీజనల్ హెడ్ నర్సింగరావు అన్నారు. శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామంలో పాల ఉత్పత్తిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. రైతులకు ఉపయోగపడే విధంగా స్వంతగా ఫుడ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి దానా, మినరల్ మిక్షర్ కాల్షియం తదితర సౌకర్యాలు కల్పిస్తునట్లు నర్సింగరావు తెలిపారు. పాడి రైతులకు హెరిటేజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సదుపాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. రైతుల సంక్షేమమే హెరిటేజ్ డైరీ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్లాంట్ మేనేజర్ నాగాచారి, పాలకేంద్రం ఏజెంట్ అనిల్‌రెడ్డి, రైతులు అంజిరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజుగౌడ్, మహిళా పాడి రైతులకు గ్రామస్థులు పాల్గొన్నారు.